క్లుప్తంగా

14న జిట్టా బాలకృష్ణారెడ్డి విగ్రహ ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : ఈ నెల 14న తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి జయంతి సందర్భంగా బీబీనగర్‌లో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు జిట్టా అభిమాన నాయకుడు సోమారం శంకర్ తెలిపారు. గురువారం పట్టణ కేంద్రంలో జిట్టా బాలకృష్ణారెడ్డి విగ్రహావిష్కరణ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నలుమూలలు నుంచి పార్టీలకతీతంగా నాయకులు, కార్యకర్తలు, జిట్టా అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దూరి జంగయ్య, బస్వయ్య, కొమ్ము భానుచందర్, రామిడి నరేందర్‌రెడ్డి, రామిడి యాదిరెడ్డి, మైసగోని వెంకటేశం, బాలెం రామకృష్ణ, చేరాల నిఖిల్, సతీష్ పాల్గొన్నారు.

శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని వినతి

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో శ్మశానవాటిక ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని కోరుతూ గురువారం శ్రీకర్ల భక్త బసవేశ్వర మైత్రిసేన ఆధ్వర్యంలో తహసీల్దార్ మహేందర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్త బసవేశ్వరమైత్రిసేన అధ్యక్షుడు శలా సుబ్బారావు, ప్రధానకార్యదర్శి అందె కోటి మణికంఠ, శ్రీనివాసరావు, ఆదివీర గణేశ్, మల్లికార్జునరావు, వెంకటేశ్, హేమంత్, రాజే శ్, కృష్ణప్రసాద్, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్



చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : బీఆర్‌ఎస్ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన రాస అశోక్ మృతి చెందాడు. అతడికి పార్టీ సభ్యత్వం ఉండడంతో ప్రమాద బీమా ద్వారా మంజూరైన రూ. 2 లక్షల విలువగల చెక్కును గురువారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మడల ప్రధానకార్యదర్శి పోచబోయిన మల్లేశం, మార్కెట్ మాజీవైస్‌చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, కన్నెబోయిన బలరాం, మందడి సాగర్‌రెడ్డి, గర్దాసు విక్రం, రవ్వ నర్సింహ, మంటి లింగస్వామి, రాస వెంకటేశం, నల్ల చంద్రయ్య, పావిరాల నర్సింహ, క్లోం స్వామి, కర్రె శ్రీను పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 15, 16, 17 తేదీల్లో చౌటుప్పల్‌లో నిర్వహించనున్న సీపీఎం జిల్లా మహా సభలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు వనం ఉపేందర్ పిలుపునిచ్చారు. గురువారం భువనగిరిలో మహా సభలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీఆర్డీ జిల్లా అధ్యక్షుడు సురుపంగా ప్రకాష్, బొల్లపెల్లి స్వామి, కొత్త లలిత పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : చౌటుప్పల్‌లో ఈ నెల 15న నిర్వహించనున్న సీపీఎం జనజాతర బహిరంగసభను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో బహిరంగ సభ ప్రచారజాతను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యుడు మంచాల మధు, నాయకులు సిల్వేరు లాలయ్య, లక్ష్మయ్య, యాదగిరి, కృష్ణ, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : చౌటుప్పల్‌లో ఈ నెల 15,16, 17 తేదీల్లో నిర్వహించనున్న సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జెల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం కోరారు. గురువారం జరిగిన పార్టీ మండలకమిటీ సమావేశంలో వారు మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో నాయకులు బల్గూరి అంజయ్య, కల్లూరి నాగేష్ విజయ్‌భాస్కర్, బావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, ఆవనగంటి నాగేష్, గొరిగె సోములు, వేముల సైదులు, ఎండీ రశీద్, పులి భిక్షం, మేడి గణేష్, కూనూరు మల్లేశం, నోముల రమేష్, శానగొండ వెంకటేశ్వర్లు, ఎర్ర కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు మానుకోవాలి

ఆలేరురూరల్ : ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వట్టిపల్లి సిద్దిరాజు అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని గెస్ట్‌హౌజ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాహద్దూర్‌పేట గోశాల ఘటనపై ఎమ్మెల్యే ఎలాంటి సంబంధం లేకపోయిన కావాలనే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వట్టిపల్లి శ్రీనివాస్, పర్మ నరేష్, శివకుమార్, కార్తీక్, రాజేష్, లక్ష్మన్, రాములు, వెంకటేష్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆలోచనలు అదుర్స్

- సైన్స్ ఫెయిర్‌లో విభిన్నమైన ఎగ్జిబిట్ల ప్రదర్శన



ఎగ్జిబిట్స్ గురించి వివరిస్తున్న విద్యార్థులు

భువనగిరి: భువనగిరి మండలం రాయగిరి గ్రామ పరిధిలోని విద్యాజ్యోతి హైస్కూల్‌లో గురువారం జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్, ఇన్‌స్పైర్ మనక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్లు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తాము ప్రదర్శించిన ఎగ్జిబిట్లను వివరించారు.

వికర్షించే అయస్కాంతాలతో రోడ్డు ప్రమాదాల నివారణ



ప్రస్తుతం కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. ఇందులో ప్రధానంగా మూలమలుపులలో ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. ఈ రోడ్డు ప్రమాదాలను జరగకుండా వాహనాలకు ముందు భాగంలో వికర్షించే అయస్కాంతాలను అమర్చుకోవాలి. దీని ద్వారా ఎదురుదెదురు, మూలమలుపుల్లో వాహనాలు ఢీకొట్టకుండా ఉంటాయి. దీంతో రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టం జరగకుండా నివారించవచ్చు.
– పల్లవి, ఇందూ, 8వ తరగతి, ఎంపీయూపీఎస్ తుర్కపల్లి, వలిగొండ మండలం

టర్బన్ డైనమో పరికరంతో మ్యాన్‌హోల్స్ ప్రమాదాల నివారణ



ఇటీవల కాలంలో మ్యాన్‌హోల్స్‌లో పడి చిన్నా పెద్ద తేడా లేకుండా మృతిచెందుతున్నారు. ఇలాంటి ప్రమాదాల నివారణ కోసం మ్యాన్‌హోల్స్ ఇరుప్రక్కల టర్బన్ డెనోమో పరికరాన్ని అమర్చాలి. వర్షం వచ్చి వరదలు రావడంతో మ్యాన్‌హోల్స్‌లోకి వరద ఉధృతి పెరిగి నీటి ఒత్తిడితో అందులో ఉన్న టర్బన్ డెనోయో పరికరం తిరుగుతుంది. ఈ క్రమంలో మెకానికల్ ఎనర్జీ నుంచి ఎలక్ట్రానిక్ ఎనర్జీగా మారుతుంది. ఈ సమయంలో అక్కడ లైట్లు వెలుగుతాయి. ఆ సమయంలో రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు, పాదచారులు లైట్లను గమనించి పక్క నుంచి వెళ్లడం వలన ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చు.
– కె. భవ్య, ఎం. పురవిక, 10వ తరగతి విద్యార్థులు, టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్, చౌటుప్పల్

ఫ్లడ్-వాటర్ లెవల్ డిటెక్టర్ వ్యవస్థ



భారీ వర్షాలు కురిసినప్పుడు వరదలు వస్తుంటాయి. ఇలాంటి సమయంలో వాగులు, రోడ్ల పైన గాని ఎంత మేర వరద ప్రవహిస్తుందో అర్థం కాదు. వరదను దాటే క్రమంలో ప్రమాదాలు జరిగి ప్రాణనష్టానికి దారితీస్తున్నాయి. ఇలాంటి ప్రదేశాలలో ఓ అధికారి ఉండాలి కాని లేకుండానే ప్రత్యేకంగా అమర్చిన ఎలక్ట్రానిక్ పరికరంతో వరద లెవల్‌ను తెలుసుకోవచ్చు. వరదలు వచ్చే ప్రదేశంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ పరికరం వరద లెవల్ తక్కువగా ఉంటే గ్రీన్, మామూలుగా ఉంటే ఎల్లో, ఎక్కువగా ఉన్నప్పుడు రెడ్ లైట్ రావడంతో పాటు అలారం మోగుతుంది. అవసరమైతే గేటు వేసుకునే విధంగా ఎలక్ట్రానిక్ పరికరం ద్వారా ఏర్పాటు చేసుకోవచ్చు. దీని వల్ల వరదల్లో కొట్టుకుపోకుండా జాగ్రత్తపడటంతో పాటు ప్రాణనష్టం జరగకుండా చూడవచ్చు.
– పి హర్షవర్ధన్, 7వ తరగతి, జెడ్పీహెచ్‌ఎస్, గూడూరు, బీబీనగర్ మండలం

డ్రోన్ స్ప్రేయర్‌తో పిచికారీ



చీడపురుగుల నుంచి పంటలను రక్షించుకునేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతుల్లో భాగంగా డ్రోన్ స్ప్రేయర్ ద్వారా పిచికారీ చేస్తున్నప్పటికీ పెట్టుబడి ఖర్చు పెరుగుతుంది. ప్రస్తుతం మార్కెట్‌లో అందుబాటులో ఉన్న డ్రోన్ స్ప్రేయర్ సుమారు రూ.5లక్షల నుంచి రూ.6లక్షల వరకు ఖర్చు చేసి ఉపయోగిస్తున్నారు. అందులో కేవలం 10 లీటర్ల సామర్థ్యం గల మందులను తీసుకపోవడంతో పాటు బ్యాటరీ విధానంలో నడపటం వల్ల తరచూ చార్జింగ్ దిగిపోవడంతో సమయం పడుతుంది. తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో రైతులు డ్రోన్ స్ప్రేయర్‌తో పంటను కాపాడుకోవచ్చు. సుమారు రూ.30వేల నుంచి రూ.40వేల వరకు ఖర్చు చేసి బ్యాటరీతో నడిచే డ్రోన్ స్ప్రేయర్‌కు విద్యుత్ వైరుతో పాటు మందు సరఫరా అయ్యే పైపు అమర్చాలి. దీంతో మందుల ఉన్న క్యాన్ గట్టు మీదనే ఉంచుకుని వ్యక్తి అవసరం లేకుండా సుమారు 1000 లీటర్ల సామర్థం వరకు 20 గంటల్లో 60 ఎకరాల వరకు పిచికారీ చేసుకోవచ్చు. దీని వల్ల రైతుకు ఖర్చు తక్కువగా ఉంటుంది. సమయం ఆదా అవుతుంది.
– కె. అనూశ్రీ, 10వ తరగతి విద్యార్థిని, టీజీఎంఎస్, తుర్కపల్లి

చిరుధాన్యాలతో ఆరోగ్యకరమైన ఆహారం



ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరూ సరైన ఫుడ్ తీసుకోవడం లేదు. దీంతో అనారోగ్యానికి గురవుతున్నారు. చిరుధాన్యాలు తీసుకోవడం ద్వారా ప్రతిఒక్కరు ఆరోగ్యంగా ఉండవచ్చు. అనేక వ్యాధుల నివారణకు దోహదపడుతున్నాయి. కొర్రలు తీసుకోవడం ద్వారా గుండె జబ్బులు, రక్తహీనతను తగ్గిస్తాయి. అరికెలు క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధుల నివారణకు దోహదపడుతాయి. ఊదలతో శరీరంలో ఉష్ణోగ్రతను సమతుల్యంగా ఉంచుతాయి. సాములు తీసుకోవడం ద్వారా ఆడవారి రుతు సమస్యలు నివారణకు ఉపయోగపడుతుంది.
– జి. ఉష శ్రీ, 9వ తరగతి, భాగ్యలక్ష్మి గైడ్ టీచర్, జెడ్పీహెచ్‌ఎస్ గుండాల

ఎలక్ట్రానిక్ పరికరంతో సెలైన్ ప్రమాదం నివారణ



సాధారణంగా అనారోగ్యం చేసినప్పుడు ప్రతిఒక్కరు ఆస్పత్రికి వెళ్తుంటారు. ఈ క్రమంలో అవసరమైతే ఆస్పత్రిలో సెలైన్ ఎక్కిస్తారు. ఆస్పత్రిలో సెలైన్ ఎట్టి నర్సులు గాని లేదా వైద్యులు గాని మర్చిపోతుంటారు. దీంతో సెలైన్ అయిపోగానే దానిని నిలిపివేయకపోవడంతో రోగి నుంచి రక్తం తిరిగి పైపు ద్వారా బాటిల్‌లోకి వెళ్లే ప్రమాదం ఏర్పడుతుంది. ఇలా జరిగినప్పుడు రోగికి కూడా ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంటుంది. దీని నివారణ కోసం సెలైన్ బాటిల్ పెట్టినప్పుడు ప్రత్యేక ఎలక్ట్రానిక్ పరికరాన్ని అమర్చాలి. దీంతో సెలైన్ పూర్తి కాగానే అలారం మ్రోగుతుంది. దీనిని అర్థం చేసుకుని వెంటనే సిబ్బంది వచ్చి సెలైన్ పైపును తొలగించడానికి అవకాశం ఉంటుంది.
– పి. శ్రీకృష్ణ, 10వ తరగతి, జెడ్పీహెచ్‌ఎస్ రాయగిరి, భువనగిరి మండలం

ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ అమలు చేయాలి



ఆశావర్కర్ రహీంబీని పరామర్శిస్తున్న కంచర్ల రామకృష్ణారెడ్డి

మోత్కూరు : ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ అమలు చేయాలని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ నెల 9న రాష్ట్ర వైద్య, ఆరోగ్య కమిషనర్‌కు వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన ఆశ వర్కర్లపై జరిగిన పోలీసుల దాడిలో గాయపడిన మోత్కూరుకు చెందిన ఎస్.కె.రహీంబిను గురువారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశావర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు పెంచుతామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టి అధికారంలో వచ్చి ఏడాదయినా కనీస వేతనం పెంచకపోవడం దారుణమన్నారు. అనంతరం గాయపడిన రహీంబికి మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య రూ.1000 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పొన్న బోయిన రమేష్, పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, మాజీ మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, రైతుబంధుమాజీ అధ్యక్షుడు కొండా సోంమల్లు, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, జిల్లా నాయకులు మర్రి అనిల్‌కుమార్, దబ్బేటి శైలజ, అన్నందాస్ విద్యాసాగర్, బోడ శ్రీను, బుడిగె శ్రీను, యూత్ జిల్లా నాయకులు కూరెళ్ల పరమేష్, మొరిగాల శ్రీను, కూరెళ్ల ఇంద్రశేఖర్, చుక్క అశోక్, కల్వల శోభన్‌బాబు, కూరెళ్ల రమేష్, శ్రీను పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



చౌటుప్పల్: కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని ఎంఎంఆర్ కళాశాల మైదానంలో గురువారం నిర్వహించిన సీఎం కప్ క్రీడలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నర్సింహ రెడ్డి, తహసీల్దార్ హరికృష్ణ, ఎంఈఓ గురువారావు, మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు ఆలె నాగరాజు, బండమీది మల్లేష్, బిక్కు పాల్గొన్నారు.

వలిగొండ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో మూడు రోజులుగా నిర్వహించిన సీఎంకప్ మండల స్థాయి క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశా రు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, ఎస్సై యుగందర్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని దోహదపడతాయని ఎంపీడీఓ రాజా త్రివిక్రం అన్నారు. గురువారం మండలంలోని చీకటిమామిడి గ్రామంలో మహాత్మా జ్యోతిబాపులే గురుకుల పాఠశాలలో నిర్వహించిన మండలస్థాయి సీఎం కప్ పోటీల ముగింపు సమావేశంలో పాల్గొని మా ట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సునీతరెడ్డి, పీఈ టీలు నరసింహ, వీరేశం, శివ,ఉపేంద్ర పాల్గొన్నారు.

బీబీనగర్: సీఎం కప్ –2024 మండల స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు గురువారం జిల్లా పరిషత్ పాఠశాలలో బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ప్రణీతాపింగళిరెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి ఎంఈఓ సురేష్‌రెడ్డి, నాయకులు గోళి పింగళిరెడ్డి, బాలకృష్ణ గౌడ్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: విద్యార్థులు క్రీడల్లో రాణించాలని మండల ప్రత్యేకాధికారి, డీసీఓ నామ శ్రీధర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాన్ని అందించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీఓ ఇందిర, ఎంపీఓ చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు కలకోటి రాజగోపాల్, భైరెడ్డి ప్రభాకరెడ్డి, నాతి మల్లేశం, అండాలు, గంధమల్ల విశ్వరూపం పాల్గొన్నారు.

అమరుల ఆశయాలను సాధించాలి



లింగాల ఎల్లయ్య చిత్రపటానికి పూలమాల వేస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

యాదగిరిగుట్ట: అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం సీపీఐ నాయకుడు లింగాల ఎల్లయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ, మహిళా సమాఖ్యా జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, మండల కార్యవర్గ సభ్యుడు పేరబోయిన బంగారు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు తెలపాలి



మోటకొండూర్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ ఇందిర



ఆత్మకూరు(ఎం) : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ రాములు నాయక్

మోటకొండూర్: రానున్న స్థానిక ఎన్నికలకు ముసాయిదా పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలుంటే తెలపాలని ఎంపీడీఓ ఇందిర అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండలంలో 170 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ చంద్రశేఖర్, సూపరిండెంట్ యశోద, బీజేపీ మండల అధ్యక్షులు తండ కృష్ణ గౌడ్, సీపీఎం మండల కార్యదర్శి కొల్లూరి అంజనేయులు, సీపీఐ మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం, కాంగ్రెస్ నాయకులు భూమండ్ల అశోక్, నాయకులు ఎండీ బురాన్, చంద్రశేఖర్ ఉన్నారు.

ఆత్మకూరు (ఎం) : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలుంటే తెలపాలని ఎంపీడీఓ రాములు నాయక్ అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండలంలో 192 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ లక్ష్మారెడ్డి, పార్టీల నాయకులు యాస లక్ష్మారెడ్డి, ఉప్పల ముత్యాలు, నగేష్, మల్లేషం గౌడ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి : ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఖిలా వద్ద శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ పునప్రారంభం, ఆంజనేయస్వామి విగ్రహం, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని మచ్చ మాలతినర్సింహగౌడ్ నివాసంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయా కార్యక్రమాల్లో కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పి వెంకటేశ్వర్లు, ఎవో నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

మోటకొండూర్: విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మండల ప్రత్యేకాధికారి డీసీఓ శ్రీధర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో వంటశాలను పరిశీలించారు. పరిశుభ్రతను పాటించాలని సిబ్బందికి తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీఓ ఇందిర ప్రిన్సిపాల్ జ్యోతి పాల్గొన్నారు.

మురారిశెట్టి ప్రభాకర్‌కు నివాళి

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మురారిశెట్టి ప్రభాకర్ గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. మురారిశెట్టి ప్రభాకర్ మృతదేహాన్ని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ జన్నాయకోడె నగేష్ రూ. 5వేల ఆర్థిక సాయం అందచేశారు. అదే విధంగా కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ యాస కవిత, జిల్లా నాయకులు కోరె భిక్షపతి, పోతగాని మల్లేశం గౌడ్, కోరె వెంకన్న పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న డ్రైవర్స్ యూనియన్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని వంకమామిడి గ్రామానికి చెందిన గరిసె లింగస్వామి ఇటీవల మృతి చెందాడు. గురువారం బాధిత కుటుంబానికి గ్రామానికి చెందిన డ్రైవర్స్ యూనియన్ సభ్యులు పరామర్శించారు. అనంతరం రూ. 25వేల ఆర్థిక సాయం అందజేశారు. అంతకుముందు లింగస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎల్లండి మల్లేష్, డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు గోరుకంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చెక్క రమేష్, బొడిగె హరీష్, ప్రధానకార్యదర్శి ఇరుకు తిరుమలేశ్, గాలి విష్ణు, సహాయకార్యదర్శి చెక్క శ్రీకాంత్, ఉడుతల శ్రీకాంత్, బాతరాజు వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ హనుమంతరావు



యాదగిరిగుట్ట రూరల్: మాసాయిపేటలో సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతరావు



రామన్నపేట : ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ యాకుబ్‌నాయక్

యాదగిరిగుట్ట: ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వద్దకు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవకతవకలు లేకుండా అర్హులను గుర్తించాలన్నారు. ఆయన వెంట కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, వార్డు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మాసాయిపేట గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను గురువారం కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా వివరాలను సేకరించి యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుదారులకు ఏమైనా సందేహాలు ఉంటే పంచాయతీ కార్యదర్శిని సంప్రదించాలన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ నవీన్ కుమార్, ఎంపీఓ సలీమ్ తదితరులు ఉన్నారు.

వలిగొండ : మండలంలోని టేకులసోమారం, ముద్దాపురం గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను గురువారం మండల ప్రత్యేక అధికారి జగన్నాథ రావు, ఎంపీడీఓ జితేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కేథారేశ్వర్, పంచాయతీ కార్యదర్శులు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలవ్యాప్తంగా గురువారం ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగింది. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి కుటుంబాలు, స్థల వివరాలను ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో నమోదు చేశారు. ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్ గ్రామాల్లో జరుగుతున్న సర్వేను పర్యవేక్షించి పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. ఆయనవెంట పంచాయతీ కార్యదర్శులు మోహన్, జ్యోతి, సుధ పాల్గొన్నారు.

గోశాల నిర్వాహకులకు న్యాయం చేయాలి



ధ్వంసమైన గోశాలను పరిశీలిస్తున్న నాయకులు

ఆలేరురూరల్ : గోశాల నిర్వాహకులు శ్రీసారబుడ్ల సావిత్రమ్మ లక్ష్మారెడ్డిలకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు, హిందూ జేఏసీ జాతీయ అధ్యక్షుడు కట్టేగొమ్ముల రవీందర్‌రెడ్డి అన్నారు. ఆలేరులో దుండుగులు ధ్వంసం చేసిన గోశాలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోశాలపై దాడి చేసిన దుండగులను వదిలేసి ఫిర్యాదు చేసిన వారిపై చర్యలు తీసుకోవడం తగదన్నారు. గోశాలకు మద్దతుగా హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. గోవులకు నిలువ నీడ లేకుండా చేసి రాక్షస ఆనందం పొందుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్ కమిటీ సభ్యుడు ప్యారపు శివ కృష్ణ, కుండే గణేష్, దయ్యాల సంపత్, మైదాం భాస్కర్, రాయపురం శ్రీనివాస్, లక్కాకుల రమేష్, పాశికంటి సంపత్, పేరపు ఆనంద్, పుప్పాల బీరప్ప, మిట్టపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుపై దాడికి నిరసనగా రాస్తారోకో

సంస్థాన్ నారాయణపురం: జర్నలిస్టుపై సినీ నటుడు మోహన్‌బాబు దాడి చేయడాన్ని నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నల్లబ్యాడ్జీలు ధరించి రాస్తారోకో నిర్వహించారు. అనంతరం మోహన్‌బాబుపై చర్య తీసుకోవాలని తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కొండ శ్రీకాంత్, పందుల నర్సింహ, వీరేశం, అంజయ్య, యాదయ్య, శ్రీనివాస్, సంజీవ, ఎస్‌కె పాషా, సంజీవ, రమేష్, నాగర్జున పాల్గొన్నారు.

మరమ్మతుల పరిశీలన

ఆత్మకూరు (ఎం) : మండలంలోని రాయపల్లి ఆన కట్ట నుంచి వీర్ల చెరువుకు వరకు చేపట్టిన మరమ్మతు పనులను గురువారం పలువురు కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పీటీసీ నరేందర్ గుప్తా, మాజీ సర్పంచ్ నగేష్ తదితరులు ఉన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మాసాయిపేటలో అలుగు పోస్తున్న చెరువు వద్ద గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు గురువారం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు వంటేరు సురేష్ రెడ్డి, బుడిగె నర్సింగరావు, కోల రాములు, నర్సిరెడ్డి, రాజిరెడ్డి, భాస్కర్, కనకయ్య, సొప్పరి మధు, బండ బాలసిద్దులు, వాకిటి బాబు, ఇద్దయ్య, రషీద్, యాదగిరి, హరినాథ్‌రెడ్డి, సాయిబాబు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ భిక్ష పెట్టిన వారిపైనే విమర్శలా?



మాట్లాడుతున్న కర్రె వెంకటయ్య

యాదగిరిగుట్ట : రాజకీయ భిక్ష పెట్టిన వారికి వెన్నుపోటు పొడిచిన ఘనత యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులదని బీఆర్‌ఎస్ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మాజీ జెడ్పీటీసీ తోటకూరి అనురాధ బీరయ్య, గుట్ట పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి విమర్శించారు. యాదగిరిగుట్టలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. పదేళ్లలో గొంగిడి సునీతామహేందర్ రెడ్డి దంపతులు ఎక్కడ కూడా అవినీతికి పాల్పడలేదని, నిరంతరం ప్రజాసేవ కోసమే పనిచేశారన్నారు. కానీ, గుట్ట మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులు అధికారాన్ని అడ్డుపెట్టుకుని అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. వారికి రాజకీయ భిక్ష పెట్టిందే గొంగిడి సునీత, మహేందర్‌రెడ్డి దంపతులన్న విషయం మరవద్దన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ, మాజీ ఉపసర్పంచ్‌తో పాటు మరికొందరు తమస్థాయి మరిచి గొంగిడి దంపతులపై విమర్శలు చేస్తున్నారని, ఊరికునేది లేదని హెచ్చరించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు, మిట్ట వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి ఆరె శ్రీధర్‌గౌడ్, కౌన్సిలర్లు బూడిద సురేందర్, ఆవుల మమత సాయి, మాజీ సర్పంచ్ తోటకూరి బీరయ్య, మాజీ పట్టణ అధ్యక్షుడు వాసం రమేష్, శ్రీనివాస్, చిత్తర్ల బాలయ్య, బండ రామస్వామి, బరిగే జానీ, గ్యాదపాక క్రాంతి, దండబోయిన వీరేష్, బండి వాసు పాల్గొన్నారు.